# APPSC
## Group-I, II, IV, J.L, D.L.
## ఇండియన్ పాలిటీ

- 'రాజ్యాంగం' అనే భావనను మొట్ట మొదట గ్రీక్ తత్వవేత్త అరిస్టాటిల్ ప్రతిపాదించాడు.
- ప్రపంచంలో మొట్టమొదటి సారిగా లిఖితపూర్వక రాజ్యాంగాన్ని ఏర్పరుచు కున్న దేశం అమెరికా.
- లిఖిత రాజ్యాంగాలన్నింటిలో భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్దది.
- భారత రాజ్యాంగానికి ఆధారం భారత ప్రజలు.
- క్రిప్స్ రాయబారం చేసిన సూచనల ప్రకారం 1946లో భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది.
- రాజ్యాంగ పరిషత్ మొత్తం సభ్యుల సంఖ్య 389.
- భారత రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం 1946 డిసెంబర్ 9వ తేదీన జరిగింది.
- 1833 ఛార్టర్ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్ భారతదేశపు గవర్నర్ జనరల్‌గా మారాడు.
- 1858 భారత ప్రభుత్వ చట్టం ద్వారా భారతదేశ పాలన ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటిష్ రాణికి బదలాయించబడింది.
- 1909 మింటో మార్లే సంస్కరణల ద్వారా ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయించారు.
- 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా రాష్ట్రాలలో ద్వంద్వ పాలన ప్రవేశపెట్టారు.

### 1935 భారత ప్రభుత్వ చట్టం ముఖ్యాంశాలు

- కేంద్రలో ద్వంద్వ ప్రభుత్వం
- అధికారాన్ని కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. అవశిష్టాధికారాలు గవర్నర్ జనరల్‌కు కల్పించారు.
- ఫెడరల్ కోర్టు స్థాపన
- సమాఖ్య విధానం స్థాపన
- రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక అధ్యక్షుడిగా సచ్చిదానంద సిన్హా వ్యవహరించారు.
- ఫ్రెంచ్ సాంప్రదాయాన్ని అనుసరించి ఆచార్య జె.బి. కృపలాని రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక అధ్యక్షుడిగా సిన్హా పేరును ప్రతిపాదించారు.
- భారత రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునిగా 11డిసెంబర్ 1946న రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.
- 1946 డిసెంబర్ 13న జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్యాలు, ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- 1946లో క్యాబినెట్ మిషన్ భారతదేశంలో పర్యటించింది. దీనికి సర్ జాన్ లారెన్స్ అధ్యక్షత వహించగా స్టాఫర్డ్ క్రిప్స్, ఎ.వి. అలెగ్జాండర్ సభ్యులుగా ఉన్నారు.
- 1946 సెప్టెంబర్2న భారతదేశంలో జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.
- 1947 ఆగస్టు 29న రాజ్యాంగ ముసాయిదా తయారుచేయడానికి'ముసాయిదాసంఘం' ఏర్పాటుచేశారు.ముసాయిదా సంఘానికి అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.
- ముసాయిదా సంఘంలో మొత్తం ఏడుగురు సభ్యులున్నారు. వారు ఎన్. గోపాస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్, కె.ఎమ్.మున్షీ, సయ్యద్ అహమ్మద్ సాదుల్లా, ఎన్.మాధవరావు, డి.ఎన్. మిత్తల్, డి.పి.ఖైతాన్(ఈయన మరణానంతరం టి.టి.కృష్ణమాచారి)లు ఎన్నికయ్యారు.
- రాజ్యాంగ సలహాదారుగా డాక్టర్ బెనెగల్ నర్సింగరావు (బి.ఎన్.రావు) ఎన్నికయ్యారు.
- భారత రాజ్యాంగ సదస్సుకు ఉపాధ్యక్షునిగా హెచ్.సి. ముఖర్జీ వ్యవహరించారు.

### భారత రాజ్యాంగంపై ప్రముఖుల వ్యాఖ్యానాలు

- ఐవర్ జెన్నింగ్స్ – న్యాయవాదుల స్వర్గం
- కె.సి. వేర్ – అర్థ సమాఖ్య
- పాల్ అపెల్‌బి, మారిస్ జోన్స్ – సహకార సమాఖ్య
- హెచ్.వి. కామత్ – ఐరావతం
- భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది.
- రాజ్యాంగ పరిషత్తు చివరి సమావేశం 1950 జనవరి 24న జరిగింది.
- భారత రాజ్యాంగంలో 395 అధికరణలు, 12 షెడ్యూల్‌లు (ప్రారంభంలో 8) ఉన్నాయి.
- భారత రాజ్యాంగ నిర్మాణానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది.
- భారత రాజ్యాంగం ప్రపంచంలో లిఖిత రాజ్యాంగాలన్నింటిలో పెద్దది. ఇది ధృడ, అధృడ లక్షణాలను కలిగి ఉన్నది.
- భారత రాజ్యాధికారానికి మూలం ప్రజలు.
- రాజ్యాంగం మన దేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా పేర్కొంది.
- ప్రవేశికను భారత రాజ్యాంగానికి హృదయం, ఆత్మ వంటిది అని అభివర్ణించింది– అంబేద్కర్
- ప్రవేశికను భారత రాజ్యాంగానికి 'కీ నోట్'గా ఎర్నెస్ట్ బార్కర్ అభివర్ణించాడు.
- 'ఇండియన్ కానిస్టిట్యూషన్ కార్నర్ స్టోన్ ఆఫ్ ఎ నేషన్' అనే గ్రంథాన్ని గ్రాన్‌విల్లే ఆస్టిన్ రచించాడు.
- భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
- ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం వంటిది. ఇది రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను, లక్ష్యాలను వివరిస్తుంది.
- ప్రవేశిక భారతదేశాన్ని 'సార్వభౌమాధికారంగల ప్రజాస్వామ్య, లౌకిక, సామ్య వాద, గణతంత్ర రాజ్యంగా వర్ణించింది.
- భారత రాజ్యాంగాన్ని హెచ్.వి.కామత్ ఐరావతంలో పోల్చాడు.

## భారత రాజ్యాంగం – ఆధారాలు

| రాజ్యాంగం | స్వీకరించిన అంశాలు |
|---|---|
| బ్రిటన్ రాజ్యాంగం | పార్లమెంటరీ ప్రభుత్వ విధానం, సభా హక్కులు, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ – సమన్యాయం, అఖిల భారత సర్వీసుల ఏర్పాటు, ఏక పౌరసత్వం |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు | ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆధిక్యత, రాష్ట్రపతి ఎన్నిక, తొలగింపు, న్యాయమూర్తుల తొలగింపు, రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రాల హోదా |
| ఐర్లాండ్ రాజ్యాంగం | నిర్దేశిక నియమాలు, రాజ్యసభకు విశిష్ట సభ్యులను నామినేట్ చేయడం, నైష్పత్తిక ప్రాతినధ్యపద్ధతిన ఓటు బదలాయింపు |
| కెనడా రాజ్యాంగం | సమాఖ్య పద్ధతి, కేంద్రానికి అవశిష్ట అధికారాలు |
| జపాన్ రాజ్యాంగం | నిబంధన 21లో చట్టం నిర్ధారించిన పద్ధతి |
| ఆస్ట్రేలియా రాజ్యాంగం | ఉమ్మడి జాబితా |
| దక్షిణాఫ్రికా రాజ్యాంగం | రాజ్యాంగ సవరణ పద్ధతి |
| జర్మనీ రాజ్యాంగం | రాష్ట్రపతి అత్యవసరాధికారాలు |
| పూర్వపు సోవియట్ యూనియన్ రాజ్యాంగం | ప్రాథమిక విధులు |

- భారతరాజ్యాంగ పరిషత్తు చిహ్నం ఐరావతం.
- భారత రాజ్యాంగం దృఢ, అదృఢ విధానాలలో మధ్యే మార్గాన్ని అనుసరించింది.
- భారత రాజ్యాంగంలో లౌకిక, సామ్య వాద పదాలను 1976వ సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- జవహర్ లాల్ నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాల, ఆశయాల తీర్మానాన్ని కె.ఎమ్, మున్షీ జాతక చక్రంగా అభివర్ణించాడు.
- 1948వ సంవత్సరంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిటీని ఎస్.కె.థార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇది తన నివేధికలో భాషా ప్రాతిపదికన కాక పాలనా సౌలభ్యం మేరకు రాష్ట్రాలని విభజించాలని పేర్కొంది.
- భారత రాజ్యాంగం పౌరులకు ఏక పౌరసత్వాన్ని ప్రసాదించింది.
- "పసతిగా ఉన్నపుడు మాత్రమే ఒక బ్యాంకు డబ్బు చెల్లించు చెక్కులు" అని నిర్దేశిక నియమాలను విమర్శించిన వ్యక్తి కె.టి.షా
- రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు వర్తించని రాష్ట్రం జమ్ము కాశ్మీర్
- "ఆదేశిక సూత్రాలు కేవలం నూతన సంవత్సర తీర్మానాలు మాత్రమే ఎందుకంటే ఇవి అప్పుడే ఉల్లంఘించబడ్డాయి" అన్నవారు – నసీరుద్దీన్ అహ్మద్
- స్వాతంత్ర్యానికి పూర్వం మొదటిసారిగా ప్రాథమిక హక్కుల ఉనికిని చాటి చెప్పిన వారు బాలగంగాధర్‌తిలక్
- 1895లో ప్రవేశపెట్టిన స్వరాజ్ బిల్లులోతొలిసారిగా ప్రాథమిక హక్కులపై నిర్దేశిక నియమాలకు ఆధిక్యం కలదని పేర్కొన్న రాజ్యాంగ సవరణ 24వ రాజ్యాంగసవరణ
- కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు 'పీఠిక భారత రాజ్యాంగంలో అంతర్భాగమని' తీర్పునిచ్చింది. కానీ బెరుబెరీ కేసులో పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు అని తీర్పునిచ్చింది.
- దేశాధ్యక్షుడు వంశపారంపర్యంగా నియమించ బడకుండా ప్రజల చేత ఎన్నికైతే (ప్రత్యక్ష లేదా పరోక్ష) ఆ దేశాన్ని గణతంత్ర దేశం అంటారు.
- ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలోని 3వ భాగంలో, ఆదేశ సూత్రాలను 4వ భాగంలోను పేర్కొన్నారు.
- అధికార విభజనకు సంబంధించి 7వ భాగంలో పేర్కొన్నారు. దీని ప్రకారం కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికారాన్ని విభజించారు.
- కేంద్ర జాబితాలో రక్షణ, సైన్యం, ఆయుధాలు, విదేశీ వ్యవహారాలు, రైల్వే, తంతి తపాలా వంటి ముఖ్యమైన 97 అంశాలుంటాయి.
- రాష్ట్ర జాబితాలో పోలీస్, వ్యవసాయం, న్యాయపాలన, పంచాయితీ రాజ్ వంటి 66 అంశాలు ఉంటాయి.
- విద్య, వివాహం, కార్మిక సంక్షేమం మొదలైన 47 అంశాలు ఉమ్మడి జాబితాలో భాగాలు.
- పై మూడు జాబితాలలో పేర్కొనని అంశాలను అవశిష్టాధికారాలు అంటారు.
- సమాఖ్య ప్రభుత్వాలలో అవశిష్టాధికారాలపై రాష్ట్రాలకు అధికారం ఉంటుంది. కాని భారత దేశంలో అవశిష్టాధికారాలను కేంద్ర ప్రభుత్వమే చెలాయిస్తుంది.
- ఎర్నెస్ట్ బార్కర్ పీఠికను భారత రాజ్యాంగానికి కీనోట్ అని అభివర్ణించాడు.
- భారతదేశ పౌరసత్వ చట్టం 1955 నుండి అమలులోకి వచ్చింది.
- ఫజలాలి అధ్యక్షతన 1953లో ఏర్పాటు చేయబడిన రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ కమిషన్‌లో హెచ్.ఎన్. కుంజ్రు, కె.యం. ఫణిక్కర్‌లు సభ్యులు.
- రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణపై ఏర్పాటు చేయబడిన జె.వి.పి. కమిటీలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలు సభ్యులు.
- ప్రతి సంవత్సరం జనవరి 9వ తేదీని ప్రవాస భారతీయ దినంగా జరుపుకుంటారు. దీనికి కారణం 1915 జనవరి 9న గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్‌కు తిరిగి వచ్చారు. తొలి ప్రవాస భారతీయ దివస్ ఢిల్లీలో 2003లో జరిగింది. 2006లో నాలుగో సమావేశం హైదరాబాద్‌లో జరిగింది.
- ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు హైకోర్టు (నిబంధన 226) సుప్రీంకోర్టు (నిబంధన 32)లను ఆశ్రయించవచ్చు.
- 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. ప్రస్తుతం ఆస్తి హక్కు ఒక చట్టబద్ధమైన హక్కు మాత్రమే.
- డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ పరిహార హక్కును ప్రాథమిక హక్కులకు హృదయం వంటిదని వ్యాఖ్యానించాడు.
- ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియోరారి, కోవారెంటో అనే ఐదు రకాల రిట్లు జారీ చేస్తుంది.
- రాష్ట్ర హైకోర్టులు 226వ నిబంధన ప్రకారం రిట్స్ జారీ చేయవచ్చు.
- భారతదేశంలో నివశిస్తూ భారత పౌరులు కాని వ్యక్తులకు కొన్ని ప్రాథమిక హక్కులు లభ్యమవుతాయి. వానిలో సమానత్వ హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు ముఖ్యమైనవి.
- ప్రపంచంలో మొదటిసారిగా 1776లో సమాచార హక్కును చట్టంగా చేసిన దేశం స్వీడన్.
- భారతదేశంలో 2005 అక్టోబర్ 12 నుండి సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది.
- భారతదేశంలో ఏర్పాటు చేసిన కేంద్ర సమాచార కమిషన్ మొదటి ఛైర్మన్‌గా వి. హబీబుల్లా నియమితులయ్యారు.
- కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై 1969లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిటీని నియమించింది.
- కేంద్ర, రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఇందిరాగాంధీ ప్రభుత్వం 1983లో సర్కారియా కమిషన్‌ను నియమించింది.
- ఇటీవల కేంద్ర ప్రభుత్వం జస్టిస్ మదన్ మోహన్ పూంచి అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర సంబంధాల అధ్యయనానికి ఒక కమిషన్‌ను నియమించింది.
- రాష్ట్రపతి భారతదేశంలో ప్రథమ పౌరుడు. ఈయనను ఎలక్టోరల్ కాలేజ్ పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటుంది.
- రాష్ట్రపతి ఎన్నికకు జరిగే ఎలక్టోరల్ కాలేజీలో పార్లమెంట్, ఉభయ సభలలో ఎన్నికైన సభ్యులు, రాష్ట్రాల విధాన సభల్లో ఎన్నికైనవారు సభ్యులుగా ఉంటారు.
- భారత రాష్ట్రపతి రాజ్యసభకు 12 మందిని, లోక్‌సభకు ఇద్దరిని మొత్తం 14 మంది సభ్యులను పార్లమెంటుకు నామినేట్ చేస్తారు.
- భారతదేశంలో నిజమైన అధికారాలు ప్రధాని నాయకత్వంలో గల మంత్రి మండలికి ఉంటాయి.
- పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి.
- భారతదేశపు 13వ రాష్ట్రపతిగా, మొదటి మహిళా రాష్ట్రపతిగా శ్రీమతి ప్రతిభా పాటిల్ ఎన్నికయ్యారు.
- రాష్ట్రపతి తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతికి పంపుతాడు.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు రెండూ ఖాళీగా ఉంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు.
- తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా.
- పార్లమెంటులో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టాలంటే ముందుగా రాష్ట్రపతి అనుమతి తీసుకోవాలి.
- 352వ నిబంధన జాతీయ అత్యవసర పరిస్థితిని, 356వ నిబంధన రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను, 360వ నిబంధన ఆర్థిక అత్యవసర పరిస్థితులను వివరిస్తాయి.
- మంత్రి మండలిలో క్యాబినెట్, స్టేట్, డిప్యూటి అనే మూడు రకాల మంత్రులు ఉంటారు.

## ముఖ్య అధికరణలు

- **1వ అధికరణ** – ఇండియా అంటే భారత్ రాష్ట్రాల యూనియన్
- **2(ఎ)వ అధికరణ** – సిక్కింను భారతదేశంలో విలీనం చేయడం
- **3వ అధికరణ** – నూతన రాష్ట్రాల ఏర్పాటు
- **14వ అధికరణ** – చట్టం ముందు అందరూ సమానులే
- **15వ అధికరణ** – జాతి, మత, కుల, లింగ, జన్మ స్థానాల ఆధారంగా పౌరులపై వివక్ష చూపరాదు.
- **16వ అధికరణ** – పౌరులందరికీ ప్రభుత్వోద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించడం.
- **17వ అధికరణ** – అస్పృస్యతా నివారణ
- **18వ అధికరణ** – బిరుదల నిషేధం
- **20వ అధికరణ** – ఒక నేరానికి రెండు సార్లు శిక్షించరాదు.
- **21(ఎ)వ అధికరణ** – నిర్బందోచిత ప్రాథమిక విద్యను 6 – 14 సం॥లోపు పిల్లలకు అందించడం.
- **24వ అధికరణ** – 14 సం॥లోపు బాలలచే ప్రమాదకర కర్మాగారాలలో పనులు చేయించరాదు.
- **25వ అధికరణ** – మత స్వేచ్ఛ
- **32వ అధికరణ** – సుప్రీంకోర్టుకు గల రిట్లు జారీచేసే అధికారం
- **40వ అధికరణ** – గ్రామ పంచాయితీల ఏర్పాటు
- **51(ఎ)వ అధికరణ** – ప్రాథమిక విధులు
- **52వ అధికరణ** – భారత రాష్ట్రపతి
- **61వ అధికరణ** – రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మాన ప్రతిపాదన
- **75వ అధికరణ** – ప్రధానమంత్రి నియామకం
- **79వ అధికరణ** – రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్సభలను కలిపి పార్లమెంటుగా వ్యవహరిస్తారు
- **110వ అధికరణ** – ద్రవ్యబిల్లు
- **118వ అధికరణ** – ఉభయ సభల సంయుక్త సమావేశానికి లోక్సభ స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.
- **123వ అధికరణ** – రాష్ట్రపతికి గల ఆర్డినెన్స్ల జారీ అధికారం
- **124వ అధికరణ** – సుప్రీంకోర్టు వివరాలు
- **149వ అధికరణ** – కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ విధులు, అధికారాలు
- **154వ అధికరణ** – రాష్ట్ర కార్యనిర్వహణాధికారి గవర్నర్
- **164వ అధికరణ** – రాష్ట్ర ముఖ్యమంత్రి గవర్నర్ చే నియమించబడతాడు
- **170వ అధికరణ** – శాసనసభలలో కనిష్ట సభ్యులు 60, గరిష్ట సభ్యులు 500
- **243వ అధికరణ** – పంచాయితీరాజ్ వ్యవస్థ
- **243(ఎ)వ అధికరణ** – గ్రామసభ
- **243(పి)వ అధికరణ** – నగరపాలిక సంస్థలు
- **262వ అధికరణ** – అంతర్రాష్ట్ర నదీజల వనరుల ట్రిబ్యునల్
- **266వ అధికరణ** – సంఘటిత నిధి
- **267వ అధికరణ** – అగంతుక నిధి
- **280వ అధికరణ** – ఆర్థిక సంఘం ఏర్పాటు
- **312వ అధికరణ** – అఖిల భారత సర్వీసుల ఏర్పాటు
- **322(ఎ)వ అధికరణ** – అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్
- **324వ అధికరణ** – ఎన్నికల సంఘం ఏర్పాటు
- **330వ అధికరణ** – పార్లమెంటులో ఎస్సీ, ఎస్టీ సీట్ల రిజర్వేషన్
- **338వ అధికరణ** – షెడ్యూల్ కులాల, తెగల అభివృద్ధి కోసం జాతీయ కమిషన్ ఏర్పాటు
- **343వ అధికరణ** – అధికార భాషగా హిందీ
- **352వ అధికరణ** – జాతీయ అత్యవసర పరిస్థితి
- **356వ అధికరణ** – రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన
- **360వ అధికరణ** – ఆర్థిక అత్యవసర పరిస్థితి
- **368వ అధికరణ** – రాజ్యాంగ సవరణ విధానం
- **370వ అధికరణ** – జమ్ము, కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడం



- రాజ్యాంగం ప్రకారం భారత ప్రధానిని రాష్ట్రపతి నియమిస్తాడు.
- ఉపరాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఎన్నుకుంటారు.
- ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షుని హోదాలో వేతనాన్ని పొందుతాడు.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, ఇతర రాజ్యాంగ సంబంధ అధికారులు సంఘటిత నిధి నుంచి వేతనాన్ని పొందుతారు.
- భారత ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యేందుకు కావలసిన కనీస వయసు 25 సంవత్సరాలు.
- పార్లమెంటులో లోక్సభ సభ్యునిగా ఎన్నికయ్యేందుకు కావలసిన కనీస వయసు 25 సంవత్సరాలు, రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు కావలసిన కనీస వయస్సు 30 సంవత్సరాలు.
- లోక్సభకు రాష్ట్రాలనుంచి 530 మంది, కేంద్రపాలిత ప్రాంతాలనుండి 20 మంది ఎంపికవుతారు. ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను రాష్ట్రపతి నియమించవచ్చు. అంటే లోక్సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 552. కానీ ప్రస్తుతం లోక్సభలో 545 మంది మాత్రమే ఉన్నారు.
- లోక్సభ సంవత్సరంలో కనీసం రెండుసార్లు సమావేశమవ్వాలి. (ప్రస్తుతం సంత్సరానికి మూడు సార్లు సమావేశాలు జరుగుతున్నాయి)
- రాజ్యసభ శాశ్వత సభ. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. రాజ్యసభ సభ్యుల పదవీకాలం 6 సంవత్సరాలు.
- సభాకార్యక్రమాలను నిర్వహించడానికి కావలసిన కనీస సభ్యుల సంఖ్యను కోరమ్ అంటారు. ఇది పార్లమెంటుకు సంబంధించి 1/10వ వంతు.
- ఒక బిల్లు ఆర్థిక బిల్లా కాదా అనేది స్పీకర్ మాత్రమే నిర్ణయిస్తాడు.
- ఆర్థిక బిల్లు లోక్సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.
- పార్లమెంటులో ఉభయ సభలలో మొదటి గంట సమయాన్ని ప్రశ్నోత్తరాలకోసం కేటాయిస్తారు. దీనిని క్వశ్చన్ అవర్ అంటారు.
- ప్రశ్నా సమయం తర్వాత సభ కార్యక్రమాలు ప్రారంభం అయ్యే ముందు గల సమయాన్ని జీరో అవర్ అంటారు.
- జీరో అవర్లో ఏవిధమైన నోటీస్ లేకుండా ప్రశ్నలు అడగవచ్చు.
- సభ దృష్టిని ఏదైనా ఒక ముఖ్య విషయంపై నిలపాలంటే వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడతారు. దీనికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం.
- ఒక బిల్లు పార్లమెంటు ఆమోదం పొందాక చట్టంగా మారాలంటే రాష్ట్రపతి సంతకం చేయాలి.
- సమయాభావం వల్ల సభలో చర్చించని బిల్లులను ఏకమొత్తంగా చర్చజరగకుండా ఆమోదించడాన్ని గిలెటెన్ అంటారు.
- క్యాబినెట్ కమిటీలలో రాజకీయ వ్యవహారాల కమిటీ అత్యంత శక్తివంతమైనది.
- బడ్జెట్ ప్రవేశపెట్టకముందు కావలసిన మొత్తం కోసం ప్రవేశపెట్టే తాత్కాలిక బడ్జెట్ను ఓట్ ఆన్ అకౌంట్ అంటారు.
- లోక్సభలో ప్రతిపక్ష నాయకునిగా గుర్తింపు పొందాలంటే అతను ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీ కనీసం 1/10వ వంతు సభ్యులను కలిగి ఉండాలి.
- పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకునిగా గుర్తింపు పొందిన వ్యక్తి వై.బి.చవాన్.
- రాష్ట్రాలలో పరిపాలన గవర్నర్ పేరుపై జరుగుతుంది.
- రాజ్యాంగంలోని 155వ నిబంధన రాష్ట్ర గవర్నర్ నియామకాన్ని వివరిస్తుంది.
- 164వ నిబంధన ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిని నియమించుటకు, తొలగించుటకు గవర్నర్కు అధికారం కలదు.
- ఒక వ్యక్తి రెండు రాష్ట్రాలకు గవర్నర్గా వ్యవహరిస్తే అతని వేతనాన్ని రెండు రాష్ట్రాలూ ఉమ్మడిగా భరిస్తాయి.
- ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, జమ్ము కాశ్మీర్, కర్ణాటక రాష్ట్రాలు విధాన పరిషత్ను కలిగి ఉన్నాయి.
- రాష్ట్ర శాసన సభలలో కనీసం 60 మంది గరిష్టంగా 500 మంది సభ్యులు ఉండవచ్చు.
- ఆంధ్రప్రదేశ్లో 12 లోక్సభ స్థానాలు, 18 రాజ్యసభ స్థానాలు, 294 శాసనసభ స్థానాలు ఉన్నాయి.
- రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర శాసనసభలో మెజారిటీ ఉన్నంత కాలం, గవర్నర్ విశ్వాసం పొందినంత కాలం పదవిలో ఉంటాడు.
- ఒక పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే...
  - ▲ లోక్సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, నాలుగు రాష్ట్రాలలో కనీసం 6 శాతం ఓట్లు పొందాలి.
  - ▲ లోక్సభలో కనీసం నాలుగు సీట్లు పొందాలి లేదా
  - ▲ లోక్సభ మొత్తం సీట్లలో రెండు శాతం అంటే 11 సీట్లు మూడు వేరువేరు రాష్ట్రాలనుండి గెలుపొందాలి.
- ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే లోక్సభకు కాని, శాసనసభకు గాని జరిగిన ఎన్నికలలో 6 శాతం ఓట్లతో పాటు కనీసం రెండు శాసనసభ సీట్లు గెలుచుకోవాలి (లేదా) శాసన సభ స్థానాల సంఖ్యలో 3 శాతం ఓట్లు గెలుచుకోవాలి.
- రాజ్యాంగంలో 165వ నిబంధన ప్రకారం ప్రతి రాష్ట్రానికీ ఒక అడ్వకేట్ జనరల్ ఉంటాడు.
- 124 నుంచి 147 వరకు గల నిబంధనలు సుప్రీంకోర్టు గురించి తెలియజేస్తాయి.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమిస్తాడు.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు.
- సుప్రీంకోర్టు తన తీర్పులను ప్రచురించి భద్రపరుస్తుంది. అందువల్ల సుప్రీంకోర్టును కోర్ట్ ఆఫ్ రికార్డ్స్ అంటారు.
- హైకోర్టు న్యాయమూర్తుల పదవీకాలం 62 సంవత్సరాలు.
- సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి హెచ్.జె. కానియా.
- ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతమైనప్పటికీ ప్రత్యేక హైకోర్టు కలిగి ఉంది.
- సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీబీ.
- రాజ్యసభకు నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేసే హక్కు కలదు.
- మొదటిసారిగా అఖిల భారత సివిల్ సర్వీసును 1854లో లార్డ్ మెకాలె నివేదిక ఆధారంగా ఏర్పాటు చేశారు.
- ఎన్నికల సంఘం పార్టీలకు గుర్తులను కేటాయిస్తుంది.
- కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులను కేటాయించే ఆర్థిక సంఘాన్ని 280వ నిబంధన ప్రకారం ఏర్పాటు చేస్తారు.
- 12వ ఆర్థిక సంఘం ఛైర్మన్గా రంగరాజన్ వ్యవహరిస్తున్నారు.
- ప్రణాళికా సంఘాన్ని 1950లో క్యాబినెట్ తీర్మానం ద్వారా నెలకొల్పారు. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షునిగా వ్యవహరిస్తాడు.
- కేంద్ర హోం శాఖా మంత్రి జోనల్ కౌన్సిల్కు అధ్యక్షునిగా వ్యవహరిస్తాడు.
- రాష్ట్రాల మధ్య సమైక్యతకోసం జోనల్ కౌన్సిల్లను ఏర్పాటు చేశారు.
- ప్రాథమిక హక్కులకు న్యాయస్థానాల రక్షణ ఉంటుంది.
- ప్రాథమికహక్కులను సంరక్షించడానికి రిట్స్ (ఆజ్ఞలు)జారీ చేస్తారు.
- ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే న్యాయస్థానం ద్వారా తగిన పరిహారం పొందవచ్చు.
- 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికను సవరించారు.
- ప్రాథమికహక్కులను రాజ్యాంగంలోని 3వ భాగంలో 12నుంచి 35వ నిబంధన వరకు మొత్తం 24 అధికరణలలో ప్రస్తావించడం జరిగింది.
- ఆస్థి హక్కుని 1978వ సంవత్సరంలో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు.
- 29వ నిబంధన ప్రకారం "కేంద్ర శాసన నిర్మాణ శాఖ" **పార్లమెంట్**
- భారత పార్లమెంట్లో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సభ **లోక్సభ**
- **1973లో చేసిన 3వ** రాజ్యాంగ సవరణ ద్వారా లోక్సభ స్థానాల సంఖ్యను 500 నుంచి 545కు పెంచారు
- నిబంధన 331 ప్రకారం **భారత రాష్ట్రపతికి** ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను లోక్సభకు నామినేట్ చేసే అధికారం ఉంది
- రాజ్యాంగంలోని 324 నిబంధన ప్రకారం ఎన్నికల కమిషన్ను ఏర్పాటు చేశారు.
- పౌరులకు ఓటుహక్కును ప్రసాదించిన రాజ్యాంగ నిబంధన **– 326వ నిబంధన**
- లోక్సభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి గల కనీస వయోపరిమితి **– 25 సంవత్సరాలు నిండి ఉండాలి**
- 83వ నిబంధన ప్రకారం లోక్సభ గడువు కాలం **5 సంవత్సరాలు**
- 1976లో చేసిన 42వ సవరణ ద్వారా లోక్సభ గడువు 5 నుండి 6


### ప్రముఖుల నెలసరి వేతనాలు

| ప్రముఖులు | వేతనం |
|---|---|
| రాష్ట్రపతి | రూ. 1,50,000/– |
| ఉపరాష్ట్రపతి | రూ. 1,25,000/– |
| గవర్నర్ | రూ. 1,10,000/– |
| సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి | రూ. 1,00,000/– |
| సుప్రీంకోర్టు న్యాయమూర్తి | రూ. 90,000/– |
| హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి | రూ. 90,000/– |
| హైకోర్టు న్యాయమూర్తులు | రూ. 80,000/– |

సంవత్సరాలు పెంచారు.

- లోక్‌సభ గడువును తిరిగి 5 సంవత్సరాలకు చేసిన రాజ్యాంగ సవరణ **–1978లో 44వ రాజ్యాంగ సవరణ**
- లోక్‌సభను “డిసాల్వ్” చేసే అధికారం **రాష్ట్రపతికి** ఉంది.
- రాజ్యాంగంలోని 108 నిబంధనల కింద ఉభ యసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు.
- ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసే అధికారం **రాష్ట్రపతికి** ఉంది.
- ఉభయసభల సంయుక్త సమావేశానికి **లోక్‌సభ స్పీకర్** అధ్యక్షత వహిస్తారు
- లోక్‌సభ సమావేశం నిర్వహించడానికి హాజరు కావలసిన కనీస సభ్యుల సంఖ్య **1/10వ వంతు**
- రాజ్యాంగ నిబంధన 85 ప్రకారం లోక్‌సభ సంవత్సరానికి కనీసం 2 సార్లు సమావేశం కావాలి.
- నిబంధన 101 ప్రకారం ఒక సభ్యుడు వరుసగా 60 రోజులు లోక్‌సభకు హాజరు కానప్పుడు అతని సభ్యత్వం రద్దు అవుతుంది
- ఆర్థిక బిల్లులను **రాష్ట్రపతి** అనుమతితో లోక్‌సభలో ప్రవేశపెడతారు
- ఆర్థిక బిల్లుల విషయంలో **లోక్‌సభకు** సర్వాధికారాలున్నాయి.
- **రాష్ట్రపతి ప్రసంగంతో** లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతాయి
- ప్రశ్నోత్తరాల సమయం తరువాత ఉండే సుమారు గంట సమయాన్ని జీరోఅవర్ అంటారు.

- రాజ్యాంగ నిబంధన 80 ప్రకారం రాజ్యసభ సభ్యుల గరిష్ట పరిమితి **250**
- రాజ్యసభకు రాష్ట్రపతి 12 మంది సభ్యులను నామినేట్ చేస్తారు
- సభా సమావేశాలను రద్దు చేయడాన్ని “ప్రోరోగ్” అంటారు. సభను “ప్రోరోగ్” చేసే అధికారం **రాష్ట్రపతికి** ఉంటుంది.
- “బడ్జెట్” అనే పదాన్ని రాజ్యాంగంలో పేర్కొనలేదు. అయితే నిబంధన 112 “బడ్జెట్”ను **వార్షిక ఆర్థిక సూచికగా** పేర్కొంది
- భారతదేశంలో ఆర్థిక సంవత్సరం**– ఏప్రిల్–1 నుండి మార్చి–31 వరకు** ఉంటుంది.
- లోక్‌సభ సభ్యుడిని అరెస్ట్ చేయాలంటే **లోక్‌సభ స్పీకర్** అనుమతి కావాలి.
- రాజ్యసభను పెద్దల సభగా వ్యవహరిస్తారు.
- రాజ్యసభను మొదటిసారిగా ఏప్రిల్ 3, 1952లో ఏర్పాటు చేశారు.
- సభ్యుడు కానప్పటికీ పార్లమెంటులో ప్రసంగించడానికి అధికారం ఉన్న వ్యక్తి **అటార్నిజనరల్.**
- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికను పరిశీలించే పార్లమెంటరీ కమిటీ **ప్రభుత్వ ఖాతాల సంఘం.**
- “అవసరాన్ని బట్టి ఏక కేంద్ర రాజ్యముగాను, సమాఖ్య రాజ్యము గాను వ్యవహరించు రాజ్యవ్యవస్థ” అని మన రాజ్యాంగాన్ని పేర్కొన్నది **డా॥బి.ఆర్.అంబేద్కర్**
- ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే తీర్మానాన్ని ఆమోదించే అధికారం ఉన్న సభ **రాజ్యసభ.**
- రాజ్యాంగ నిబంధన 79 ప్రకారం కేంద్ర శాసన సభ రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్‌సభలతో కూడుకొని వుంటుంది.
- భారత దేశం యొక్క అత్యున్నత న్యాయాధికారి **అటార్నీ జనరల్.**
- రాజ్యసభ స్థానాలను రాష్ట్రాలకు రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారు.
- లోక్‌సభ పరిరక్షకుడిగా స్పీకర్‌ను అభివర్ణిస్తారు.
- అవిశ్వాస తీర్మానాన్ని సభలో అనుమతించడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం.
- రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత ఏర్పాటయిన మొదటి లోక్ సభ స్పీకర్ **జి.వి.మౌలాంకర్.**
- ప్రభుత్వ ఖాతాల సంఘ సభ్యుల కాల పరిమితి ఒక సంవత్సరం.
- రాజ్యాంగంలోని 74–1వ నిబంధన నిర్దేశించిన ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రిని నియమిస్తాడు.
- పరిపాలనా సంస్కరణ సంఘం సిఫార్సుల ప్రకారం క్యాబినెట్ మంత్రుల కనిష్ట, గరిష్ట పరిమితి16కు తగ్గకుండా 45కు మించకుండా ఉండాలి.
- 44వ రాజ్యాంగ సవరణలో క్యాబినెట్ అనే పదం ఉపయోగించారు.
- 97వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం దిగువసభలోని సభ్యుల్లో మంత్రుల సంఖ్య 15% మించరాదు.
- లోక్‌సభ నాయకుడిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.
- “రాజ్యమనే నావకు చుక్కాని వంటిది క్యాబినెట్” అని వ్యాఖ్యానించిన వారు **రామ్‌సే మ్యూర్.**
- భారతదేశంలో ప్రణాళిక సంఘం చైర్మన్ **ప్రధానమంత్రి.**
- భారత ప్రధానమంత్రి కావడానికి కావల్సిన కనీస వయస్సు **25 సంవత్సరాలు.**
- రాజ్యసభకు రాష్ట్రపతి 12 మంది సభ్యులను నామినేట్ చేస్తారు.
- మొదటిసారిగా మొరార్జీదేశాయ్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టబడింది.
- దేశంలో మొదటిసారిగా రాజ్యసభ సభ్యత్వంలో ప్రధానమంత్రిగా నియమింపబడిన వారు **శ్రీమతి ఇందిరాగాంధీ.**
- రాజ్యసభకు ఉపరాష్ట్రపతి అధ్యక్షత వహిస్తారు.
- ఒక బిల్లు ఆర్థిక బిల్లు అవునో కాదో నిర్ణయించేది లోక్‌సభ స్పీకర్
- తొలుత బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెడతారు.
- నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలు అంటే లిఖిత పూర్వక సమాధానాన్ని ఇచ్చే ప్రశ్నలు.
- ఆర్థిక బిల్లును నిర్వచించిన అధికరణ 110.
- లోక్‌సభ సమావేశం కావడానికి కావల సిన కోరం మొత్తం సభలో1/10 వంతు సభ్యులు.
- గిలిటిన్ అంటే సమయాభావం వల్ల చర్చించని పద్దులను చర్చ జరుగకుండానే ఒకేసారి ఆమోదించడం.
- ఓట్ ఆన్ అకౌంట్ అంటే బడ్జెట్ ప్రవేశ పెట్టక ముందు అవసరమైన మొత్తం కోసం ప్రవేశపెట్టే మొత్తం
- ఆర్డినెన్సుల గరిష్ట కాల పరిమితి 6నెలల 6వారాలు లేదా 222రోజులు.
- ఒక నూతన అఖిల భారత సర్వీసు ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక అధికారం రాజ్యసభకుంది.
- అంచనాల సంఘం సభ్యుల సంఖ్య30 మంది. వీరందరిని లోక్‌సభ నుంచే నియమిస్తారు.
- అంచనాల సంఘం అధ్యక్షుడి పదవి కాలం ఒక సంవత్సరం
- అంచనాల సంఘం 1956లో ఏర్పాటైంది.
- అత్యధిక సభ్యులను కలిగి ఉన్న పార్లమెంటు సంఘం అంచనాల సంఘం.
- ప్రభుత్వ ఖాతాల సంఘం 1921లో ఏర్పాటైంది.
- కృష్ణ మీనన్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఏర్పడింది.



- 1950 జనవరి 26 తర్వాత భారతదేశంలో జన్మించిన వారందరికీ భారత పౌరసత్వం లభిస్తుంది. దరఖాస్తు ద్వారా పౌరసత్వం పొందాలనుకునే వారు కనీసం 5 సంవత్సరాలపాటు మనదేశంలో నివసించాలి.
- ఎల్.ఎం.సింగ్ కమిటీ ద్వంద్వ పౌరసత్వాన్ని సిఫారసు చేసింది.
- భారత రాజ్యాంగంలో 300 (ఎ) నిబంధన ఆస్తి హక్కును వివరిస్తుంది.
- సుప్రీంకోర్టు, హైకోర్టులు ప్రాథమిక హక్కులకు రక్షకులుగా పనిచేస్తాయి.
- రాజ్యాంగ పరిహారాల హక్కును రాజ్యాంగానికి హృదయము, ఆత్మగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ అభివర్ణించారు.
- రాజ్యాంగంలోని 19వ నిబంధన వార్తా పత్రికల స్వేచ్ఛను పరిరక్షిస్తుంది.
- 86వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో 21(ఎ) నిబంధనను చేర్చారు. దీని ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యను హక్కుగా అందిస్తారు.
- భారత రాజ్యాంగంలోని 4(ఎ)లో ప్రాథమిక విధులను వివరించారు. దీనిని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- 74(1) నిబంధన ప్రకారం రాష్ట్రపతి మంత్రిమండలి సలహా ప్రకారం వ్యవహరిస్తారు.
- రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను, ఛైర్మన్‌ను గవర్నర్ నియమిస్తాడు. అయితే వీరిని తొలగించే అధికారం మాత్రం రాష్ట్రపతికి ఉంది.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు. వీరిని పదవీ కాలం పూర్తవకముందే తొలగించాలంటే సుప్రీంకోర్టు సిఫారసుపై రాష్ట్రపతి తొలగిస్తాడు.
- ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది.
- భారత అగంతుక నిధి నుంచి ధనాన్ని ఖర్చు చేయాలంటే రాష్ట్రపతి అనుమతి కావాలి.
- ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి భారత రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని నియమిస్తాడు.
- భారత రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివాదాలను సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.
- లోక్‌సభ స్పీకర్‌గాను, రాష్ట్రపతిగాను వ్యవహరించిన ఏకైక వ్యక్తి నీలం సంజీవరెడ్డి.
- రాష్ట్రాల గవర్నర్లు భారత రాష్ట్రపతి అభీష్టం మేరకు పదవిలో కొనసాగుతారు.
- సాధారణ ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తాడు.
- రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలను భారత ఎన్నికల కమిషనర్ నిర్వహిస్తారు.
- భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి ఎస్.రాధాకృష్ణన్
- పదవిలో ఉండగా మరణించిన మొదటి ఉప రాష్ట్రపతి కృష్ణకాంత్.
- రాజ్యసభకు పదవిరీత్యా ఉపరాష్ట్రపతి అధ్యక్షుడిగా వ్యవహరించడమనే విధానాన్ని అమెరికా నుంచి గ్రహించారు.
- తన పదవీ కాలంలో ఎన్నడూ పార్లమెంటును ఎదుర్కొనని ఒకే ఒక ప్రధానమంత్రి చరణ్‌సింగ్.
- భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్.
- తొలిసారి తాత్కాలిక ప్రధానిగా వ్యవహరించిన వ్యక్తి గుల్జారిలాల్ నందా.
- లోక్‌సభ నియోజకవర్గాల మార్పును మార్పు చేయాలంటే పార్లమెంట్ అనుమతి కావాలి.

## సంఘాలు - సమాచారం

| సంఘము | ఏర్పడ్డ సం | సిఫారసు | సభ్యులు | | | అధ్యక్షుడు | ప్రాముఖ్యం |
|---|---|---|---|---|---|---|---|
| | | | లో | రా | మొ | | |
| ప్రభుత్వ ఖాతాల సంఘం | 1921 | 1919 చట్టం | 15 | 7 | 22 | ప్రతిపక్ష నాయకుడు | ప్రభుత్వ ఖాతాలపై నిఘా, ఆడిట్ నివేదిక పరిశీలన |
| ప్రభుత్వ ఉపక్రమాల సంఘం | 1964 | కృష్ణమీనన్ | 10 | 5 | 15 | సంఘ సభ్యులలో ఒకరిని స్పీకర్ నియమిస్తాడు | కేటాయించిన ఉపక్రమాల నివేదికలు, ఖాతాల పరిశీలన |
| అంచనాల సంఘం | 1950 | జాన్ మత్తై | 30 | 0 | 30 | డిప్యూటీ స్పీకర్/ సభ్యుడు | ప్రభుత్వ శాఖల అంచనాలు రూపొందించడంలో సహాయం |

* పై మూడు సంఘాల కాలపరిమితి ఒక సంవత్సరము. లో = లోక్‌సభ, రా = రాజ్యసభ, మొ = మొత్తం

## ముఖ్య రాజ్యాంగ సవరణలు

- **1వ సవరణ (1951)** – భూ సంస్కరణలకు సంబంధించిన అంశాలు 9వ షెడ్యూల్‌లో చేర్చబడినవి.
- **4వ సవరణ (1955)** – ఆస్తి స్వాధీనం చేసుకునేటప్పుడు ఇచ్చే నష్ట పరిహారానికి సంబంధించినది.
- **7వ సవరణ (1956)** – రాష్ట్రాల పునర్విభజన
- **10వ సవరణ (1961)** – దాద్రానగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు
- **12వ సవరణ (1962)** – గోవా, డయ్యూ, డామన్ భారత్‌లో విలీనం
- **13వ సవరణ (1962)** – నాగాలాండ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి
- **24వ సవరణ (1971)** – పార్లమెంటుకు ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలో ఏ భాగాన్నైనా సవరించే అధికారం
- **31వ సవరణ (1973)** – లోక్‌సభలో సీట్ల సంఖ్య 525 నుంచి 545కు పెంచారు.
- **32వ సవరణ (1973)** – తెలంగాణాకు చెందిన ఆరు సూత్రాల పథకం
- **36వ సవరణ (1975)** – 22వ రాష్ట్రంగా సిక్కిం ఏర్పాటు
- **42వ సవరణ (1976)** – రాజ్యాంగ పీఠికలో లౌకిక, సామ్యవాద అనే పదాలు చేర్చడం, ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాలకు ప్రాధాన్యం, ప్రాథమిక విధులు రాజ్యాంగంలో చేర్చారు. రాష్ట్రపతి కేంద్ర మంత్రివర్గ సలహా ప్రకారం వ్యవహరించాలి.
- **44వ సవరణ (1978)** – ఆస్థి హక్కు ప్రాథమిక హక్కులనుండి తొలగింపు
- **52వ సవరణ (1985)** – పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం
- **53వ సవరణ (1986)** – 23వ రాష్ట్రంగా మిజోరం ఏర్పాటు
- **55వ సవరణ (1986)** – 24వ రాష్ట్రంగా అరుణాచల్ ప్రదేశ్
- **56వ సవరణ (1988)** – 25వ రాష్ట్రంగా గోవా ఏర్పాటు
- **61వ సవరణ (1988)** – వయోజన ఓటు హక్కు కనిష్ట వయసు 21 సం॥ – 18 సం॥కు మార్చారు.
- **65వ సవరణ (1990)** – షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్‌కు రాజ్యాంగ హోదా.
- **71వ సవరణ (1992)** – నేపాలీ, కొంకణి, మణిపురి భాషలను 8వ షెడ్యూల్‌లో చేర్చారు.
- **73వ సవరణ (1993)** – పంచాయితీరాజ్ సంస్థల ఏర్పాటు
- **74వ సవరణ (1994)** – నగర పాలక సంస్థల ఏర్పాటు
- **77వ సవరణ (1995)** – షెడ్యూల్ కులాల, తెగల అభ్యర్థులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు
- **80వ సవరణ (2000)** – పదవ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మొత్తం పన్నులలో 29% రాబడిని రాష్ట్రాలకు కేటాయించారు.
- **84వ సవరణ (2000)** – చత్తీస్‌ఘడ్, ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటు
- **86వ సవరణ (2002)** – 6 – 14 సంవత్సరాల బాలబాలికలకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యను కల్పించడం.
- **89వ సవరణ (2003)** – షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ ఏర్పాటు
- **92వ సవరణ (2003)** – బోడో, డోగ్రీ, మైథిలీ, సంతాలీ భాషలు 8వ షెడ్యూల్‌లో చేర్చారు.
- **93వ సవరణ (2005)**– ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు ప్రైవేటు విద్యా సంస్థలలో రిజర్వేషన్లు.
- **94వ సవరణ (2006)**– జార్ఖండ్, చత్తీస్‌ఘడ్‌లలో ప్రత్యేకంగా గిరిజన సంక్షేమం కోసం మంత్రి నియామకం.

# పాలిటీ

## APPSC special

## Group - I, II, IV

## J.L, D.L

★ సాధారణ బడ్జెట్‌నుంచి రైల్వే బడ్జెట్‌ను 1921వ సంవత్సరంలో వేరు చేశారు.

★ ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుని హోదా క్యాబినెట్ మంత్రి.

★ భారత సంఘటిత నిధిని 266 అధికరణం ప్రకారం ఏర్పాటు చేశారు.

★ భారత అగంతుక నిధిని 267 అధికరణం ప్రకారం ఏర్పాటు చేశారు.

★ పార్లమెంటులో ప్రశ్నా సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు

★ పార్లమెంటులో జీరో అవర్ (zero hour) అంటే మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు

★ భారత ప్రభుత్వం 'లా' ఆఫీసర్ అటార్నీ జనరల్.

★ సుప్రీంకోర్టును రాజ్యాంగంలో 5వ భాగం 4వ అధ్యాయంలో ప్రస్తావించారు.

★ భారత రాజ్యాంగంలో సుప్రీంకోర్టును గురించి పేర్కొంటున్న నిబంధనలు 124వ నిబంధన నుండి 147 వరకు.

★ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమిస్తారు.

★ భారత సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, 25 మంది న్యాయమూర్తులుంటారు.

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవి విరమణ వయస్సు 65 సంవత్సరాలు.

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తి తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి సమర్పిస్తాడు.

★ న్యాయమూర్తుల నియామకంతో రాష్ట్రపతి ప్రధాన న్యాయమూర్తిని సంప్రదిస్తాడు.

★ భారత రాజ్యాంగాన్ని వివరించే అధికారం భారత సుప్రీంకోర్టుకుఉంది.

★ రిట్‌లను సుప్రీంకోర్టు, హైకోర్టులు జారీ చేస్తాయి.

★ విధిని సక్రమంగా నిర్వర్తించమని కోర్టు జారీ చేయు రిట్ మాండమస్.

★ "మేము ఆజ్ఞాపిస్తున్నాము" అనే భావం మాండమస్ రిట్ యందు ఇమిడిఉంది.

★ చట్టరీత్యా అర్హత లేకున్నా పదవిలో కొన సాగడాన్ని ప్రశ్నించే రిట్ కోవారెంటో.

★ రిట్‌లను జారీచేయు అధికారం హైకోర్టులకు కల్పిస్తున్న ఆర్టికల్ 226 ఆర్టికల్.

★ సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్షాధికారాన్ని కల్పించే రాజ్యాంగ నిబంధన 13వ ఆర్టికల్.

★ స్వతంత్ర భారత దేశపు సుప్రీంకోర్టు తొలి న్యాయమూర్తి హెచ్.జె. కానియా.


★ మార్బరి Vs మాడిసన్ కేసు 1803లో మొట్టమొదటిసారి అమెరికా సుప్రీంకోర్టు న్యాయ సమీక్షాధికారాన్ని పొందింది.

★ న్యాయ సమీక్షాధికారాన్ని ఉపయోగించిన అమెరికా తొలి న్యాయమూర్తి జస్టిస్ మార్షల్.

★ హైకోర్టు న్యాయమూర్తుల పదవీకాలం 62 సంవత్సరాలు

★ గౌహతి హైకోర్టు పరిధిలో ఎక్కువ రాష్ట్రాలు ఉన్నాయి.

★ హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.



★ కేంద్రపాలిత ప్రాంతమైన "లక్షద్వీపాలు" కేరళ హైకోర్టు పరిధి కిందకు వస్తాయి.

★ భారత అటార్నీ జనరల్ పదవీ కాలం రాష్ట్రపతి అభీష్టం మేరకు ఉంటుంది.

★ భారత సుప్రీంకోర్టుకు ఆరు రకాలు అధికారాలు కలవు. అవి : 1) ప్రాథమిక విచారణాధికారం 2) అప్పీళ్ల విచారణాధికారం 3) సలహాధికారం, కోర్ట్ ఆఫ్ రికార్డ్ 4) విచారణ అధికార పరిధి 5) న్యాయ సమీక్షాధికారం

★ ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు, హైకోర్టులు జారీ చేయు రిట్‌లు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారెంటో, సెర్షియోరారి

★ "న్యాయ సమీక్షాధికారం" అంటే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు, రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టివేసే అధికారం ఉన్నత న్యాయస్థానాలకు ఉండటం.

★ పార్లమెంటుకు రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని మార్చే అధికారం లేదని సుప్రీంకోర్టు కేశవానంద భారతి కేసులో తీర్పు చెప్పింది.

★ సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయ సమీక్షాధికారాన్ని కుదించిన రాజ్యాంగ సవరణ 42వ రాజ్యాంగ సవరణ

★ కాంగ్రెస్ పార్టీ 1885లో ఏర్పడింది.

★ భారత దేశంలో క్రమబద్ధమైన పార్టీ వ్యవస్థ 1935 చట్టం తర్వాత ఏర్పడింది.

★ స్వాతంత్ర్యం రాకముందు భారతదేశంలో ఉన్న పార్టీలు భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్, హిందూ మహా సభ, భారత కమ్యూనిష్టు పార్టీ, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ మొదలైనవి.

★ భారత రాజ్యాంగంలో 19 వ ప్రకరణ ఆధారంగా రాజకీయ పార్టీల ఉనికి ఏర్పడింది.

★ 1971సంవత్సరంలోఇందిరాగాంధీ ' గరీబీ హటావో' నినాదాన్ని ఇచ్చారు.

★ మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీలో 1969లో చీలిక ఏర్పడింది.

★ భారత కమ్యూనిస్టు పార్టీ చీలి , సి.పి.ఐ, సి.పి.ఎం లుగా 1964లో ఏర్పడ్డాయి.

★ జనతా పార్టీ 1977లో ఏర్పడింది.

★ 1969లో ఇందిరాగాంధీ 14 బ్యాంకులను జాతీయం చేశారు.

★ భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి 1975లో ఏర్పడింది.

★ కేంద్రంలో జనతా ప్రభుత్వం 1977లో ఏర్పడింది.

★ రాష్ట్ర స్థాయిలో సి.పి.ఐ తొలి సారిగా 1957 (కేరళ) లో అధికారంలోకి వచ్చింది.

★ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 న స్థాపించ బడింది.

★ ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఎన్.టి.రామారావు, 1983, జనవరి 9న ఏర్పాటు చేశారు.

★ నేషనల్ కాన్ఫరెన్స్‌ను 1931లో షేక్ అబ్దుల్లా స్థాపించారు.

★ శివసేనను 1966లో బాల్‌థాకరే స్థాపించారు.

★ భూమి పుత్రులు నినాదాన్ని లేవనెత్తిన పార్టీ శివసేన

★ బహుజన సమాజ్ పార్టీ స్థాపకుడు కాన్షీరాం

★ సమాజ్‌వాది పార్టీని స్థాపించినది ములాయంసింగ్ యాదవ్

★ పెరియార్ గా పిలవబడే తమిళ నాయకుడు రామస్వామి నాయకర్

★ తెలంగాణ రాష్ట్ర సమితి 2001 లో ఆవిర్భవించింది.

★ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ

★ భారత రాజకీయ వ్యవస్థ పనితీరులో సమాఖ్య వ్యవస్థను పోలి ఉంది.

★ కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన 3 రకాలుగా ఉంటుంది. అవి శాసన సంబంధాలు, పరిపాలన, ఆర్థిక సంబంధాలు.

★ అఖిల భారత సర్వీసులను రాజ్యసభ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించి ఏర్పరచ వచ్చును.

★ కేంద్ర, రాష్ట్రాల మధ్య గల పాలన సంబంధాలను వివరించే రాజ్యాంగ అధికరణలు 256-262.

★ రాజ్యాంగంలో 280వ అధికరణం ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాడు.

★ అంతర్‌రాష్ట్ర మండలిని గురించి వివరిస్తున్న రాజ్యాంగ నిబంధన ఆర్టికల్ - 263.

★ భారతదేశంలో రాష్ట్రపతి పాలనను తొలి సారి కేరళ రాష్ట్రంలో విధించారు.

★ ప్రపంచంలో తొలిసారిగా ఎన్నికల ద్వారా కమ్యూనిస్ట్ ప్రభుత్వం కేరళ ఏర్పడింది.

★ రాజ్యాంగంలోని 267వ నిబంధన ఆగంతుక నిధిని గురించి వివరిస్తుంది.

★ రాజ్యాంగంలోని 280వ నిబంధన ఆర్థిక సంఘం గురించి వివరిస్తుంది.

★ జోనల్ కౌన్సిల్‌కు కేంద్ర హోం శాఖా మంత్రి అధ్యక్షత వహిస్తారు.

★ గవర్నర్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర శాసనసభలో మెజార్టీ పార్టీ నాయకునిగా ఎన్నికైన వ్యక్తిని నియమిస్తాడు.

★ రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు సమిష్టిగా రాష్ట్ర శాసనసభకు (ఆర్టికల్ 164 ప్రకారం) బాధ్యతవహిస్తారు.

★ ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి రాష్ట్రంలో వాస్తవాధికారాలు చెలాయిస్తుంది.

★ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారు అడ్వకేట్ జనరల్

★ విధాన పరిషత్తు సభ్యుల సంఖ్యకనిష్టంగా 40 , గరిష్టంగా రాష్ట్ర విధానసభ సభ్యులలో 1/3 వ వంతు

★ ఆర్థిక బిల్లులను విధాన సభ 14 రోజులలో ఆమోదించి పంపాలి.

★ రాష్ట్రస్థాయిలో క్లేశ నివారణా యంత్రాంగము లోకాయుక్త

★ లోకాయుక్తను రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు.

★ కేంద్ర స్థాయిలో ఏర్పాటు చేయతలపెట్టిన క్లేశ నివారణా యంత్రాంగం లోక్‌పాల్

★ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు.

★ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల పదవీకాలం ఆరు సంవత్సరాలు లేదా 60 సంవ త్సరాల వయస్సు వరకు (వీటిలో ఏది ముందైతే దానిని అమలు పరుస్తారు.)

★ రాష్ట్రానికి ఒక హైకోర్టు ఉంటుందని పేర్కొనే అధికరణం 214 వ అధికరణం.

★ ఒకటికి మించిన రాష్ట్రాలకు గవర్నర్‌గా ఎవరైనా పనిచేస్తే ఆయన జీతం ఆయా రాష్ట్రాలు పంచుకుంటాయి

★ గవర్నర్ మరణం, రాజీనామా సమయంలో ఆ బాధ్యతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్వర్తిస్తారు.

★ రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్‌లు శాసన సభ సమావేశంలో లేనపుడు జారీ చేస్తాడు.

★ రాష్ట్రాల కాంటిన్‌జెన్సీ ఫండ్‌ని రాష్ట్ర గవర్నర్ పర్యవేక్షిస్తారు.

★ 1987లో 25వ రాష్ట్రంగా ఆవిర్భవించిన రాష్ట్రం గోవా

★ 2000 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాంచల్ (ఉత్తరఖండ్)

★ భారత రాజ్యాంగంలోని 52వ నిబంధన "భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు" అని పేర్కొంది.

★ పార్లమెంటరీ సాంప్రదాయంలో చట్ట రీత్యా రాష్ట్రపతి రాజ్యాంగ అధినేత.

★ భారత రాష్ట్రపతిగా పోటీ చేయడానికి అభ్యర్థికి కావలసిన కనిష్ట వయోపరిమితి 35 సంవత్సరాలు నిండి ఉండాలి.

★ భారత రాష్ట్రపతి ఎన్నిక నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ద్వారా జరుగుతుంది.

★ పార్లమెంటు సభ్యుని ఓటు విలువ లెక్కిం చడానికి గల సూత్రం..రాష్ట్రాల శాసనసభల ఓట్ల విలువ +1/(ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సంఖ్య)

★ రాష్ట్రపతి ఎన్నికను నిర్వహించేది చీఫ్ ఎలక్షన్ కమిషనర్

★ ఇప్పటి వరకు ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి(1977లో).

★ రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి ఎన్ని సార్లైనా రాష్ట్రపతిగా ఎన్నిక కావచ్చు. రాజ్యాంగంలో నిర్ణీత పరిమితి విధించలేదు. కానీ సాంప్రదాయం ప్రకారం రెండు సార్లు మాత్రమే ఎన్నిక కావచ్చు.

★ రాష్ట్రపతి తాను ఎన్నికైన తేదీ నుంచి 5 సంవత్సరాలు (ఆర్టికల్-56) పదవిలో కొనసాగుతారు.

★ 56వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి తన రాజీనామా పత్రం ఉపరాష్ట్రపతికి సమర్పించాలి.

★ తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి - జస్టిస్ హిదయతుల్లా.

★ 331వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను లోక్‌సభకు నామినేట్ చేస్తాడు.

★ ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ హోదాలో జీతభత్యాలు పొందుతాడు.

★ ఉపరాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేయదలిస్తే రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించాలి.

★ ఉపరాష్ట్రపతిని తొలగించడానికి మహాభియోగ తీర్మానాన్ని ముందుగారాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.

★ రాజ్యాంగంలో 280వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి "ఆర్థిక కమిషన్"ను నియమిస్తాడు.

★ భారత రాష్ట్రపతి - నామమాత్ర కార్యనిర్వహణాధికారి

★ రాజ్యాంగంలోని ఆర్టికల్ 53(2)ప్రకారం రాష్ట్రపతి తన సైనికాధికారాలు వినియోగించాలి.

★ భారత రాజ్యాంగంలోని 18వ భాగం రాష్ట్రపతికి గల అసాధారణ అధికారాల గురించి వివరిస్తుంది.

★ భారత అగంతుక నిధి రాష్ట్రపతి ఆధీనంలో ఉంటుంది.

★ ద్రవ్య బిల్లులను రాష్ట్రపతి పునఃపరిశీలనకు తిప్పి పంపించకూడదు.

★ రాజ్యసభ సభ్యుడు తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి పంపించాలి?

★ విద్యను ప్రాథమిక హక్కుగా చేయబడిన రాజ్యాంగ సవరణ 93వ రాజ్యాంగ సవరణ.

★ ఒక నేరానికి ఒక వ్యక్తిని రెండుసార్లు శిక్షించరాదని తెలియచేసే ప్రకరణం 20వ ప్రకరణం.

★ 368 ప్రకరణ కింద పార్లమెంట్ ప్రాథమిక హక్కులను సవరించలేదని సుప్రీంకోర్టు గోలక్‌నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో పేర్కొంది.

★ కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన 3 రకాలుగా ఉంటుంది అవి శాసన సంబంధాలు, పరిపాలన, ఆర్థిక సంబంధాలు.

★ కేంద్ర, రాష్ట్ర సంబంధాలకు సంబం ధించిన నిబంధనలు 245-263.

★ 1983వ సంవత్సరంలో సర్కారియా కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

★ 263వ నిబంధన అంతరాష్ట్ర మండలి గురించి వివరిస్తుంది.

★ కేంద్ర, రాష్ట్రాల మధ్య గల పాలన సంబంధాలను వివరించే రాజ్యాంగ అధికరణలు 256-262.

★ రాజ్యాంగంలో 280 అధికరణం ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాడు

★ అంతర్‌రాష్ట్ర మండలిని గురించి వివరిస్తున్న రాజ్యాంగ నిబంధన ఆర్టికల్ - 263.

★ భారతదేశంలో రాష్ట్రపతి పాలనను తొలిసారి పంజాబ్‌లో 1951, జూన్ 20న విధించారు.

★ ప్రపంచంలో తొలిసారిగా ఎన్నికల ద్వారా కమ్యూనిస్ట్ ప్రభుత్వం కేరళలో ఏర్పడింది.

★ రాజ్యాంగంలోని 267 నిబంధన ఆగంతుక నిధిని గురించి వివరిస్తుంది.

★ రాజ్యాంగంలోని 280 నిబంధన ఆర్థిక సం ఘం గురించి వివరిస్తుంది.

★ భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్ర సంబంధాలను వివరించారు.

★ కేంద్ర రాష్ట్ర శాసన సంబంధాలను 3 జాబితాలుగా విభజించారు. అవి కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా

★ కేంద్ర జాబితాలో మొత్తం 97 అంశాలున్నాయి.

★ రక్షణ, సైన్యం, అణుశక్తి, విదేశీ వ్యవహారాలు, రైల్వేలు వంటి అంశాలు కేంద్ర జాబితాలో ఉన్నాయి.

★ రాష్ట్ర జాబితాలో 66 అంశాలున్నాయి.

★ రాష్ట్ర జాబితాలోని అంశాలలో ముఖ్యమైనవి పోలీస్, న్యాయపాలన, వ్యవసాయం.

★ ఉమ్మడి జాబితాలో 47 అంశాలున్నాయి.

★ వివాహం, విద్య, కార్మిక సంక్షేమం, వార్తా పత్రికలు మొదలైన అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి.

★ పై మూడు జాబితాలలో లేని అంశాలను అవశిష్టాధికారాలు పిలుస్తారు.

★ అవశిష్టాధికారాలపై శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

★ కేంద్ర రాష్ట్ర సంబంధాలను పరిశీలించడానికి తమిళ నాడులోని డిఎంకె ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ రాజ్‌మన్నార్ కమిటీ.

★ జోనల్ కౌన్సిల్ అధ్యక్షుడు కేంద్ర హోంశాఖామంత్రి.

★ ఆంధ్రప్రదేశ్ దక్షిణ జోన్‌లో ఉంది.

★ భారత రాజ్యాంగం 3 అత్యవసర పరిస్థితులను వివరించింది. అవి 1. జాతీయ అత్యవసర పరిస్థితి 2. రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితి (రాష్ట్రపతి పాలన) 3.ఆర్థిక అత్యవసర పరిస్థితి

★ జాతీయ అత్యవసర పరిస్థితిని వివరించే రాజ్యాంగ నిబంధన 352.

★ 352వ ప్రకరణ ప్రకారం యుద్ధం, విదేశీ దురాక్రమణ, దేశంలో అంతర్గత సాయుధ తిరుగుబాటు మొదలైన పరిస్థితుల్లో జాతీయ అత్యవసర పరిస్థితి విధిస్తారు.

★ అత్యవసర పరిస్థితుల్లో రద్దుకాని ప్రకరణలు 20, 21 ప్రకరణలు.

- 352 నిబంధన ప్రకారం మొట్టమొదటిసారిగా జాతీయ అత్యవసర పరిస్థితిని 26 అక్టోబర్ 1962లో విధించారు.
- అంతర్గత సంక్షోభం ఆధారంగా జాతీయ అత్యవసర పరిస్థితి విధించడం వివరించే రాజ్యాంగ ప్రకరణ 352.
- అంతర్గత సంక్షోభం కారణంగా జాతీయ అత్యవసర పరిస్థితి 25 జూన్, 1975న విధించారు.
- జాతీయ అత్యవసర పరిస్థితి విధించుటకు అంతర్గత సంక్షోభం స్థానే సాయుధ తిరుగుబాటును కారణంగా పేర్కొన్న రాజ్యాంగ సవరణ 44వ రాజ్యాంగ సవరణ.
- రాష్ట్రాల్లో పాలనా యంత్రాంగం విఫలమైందని రాష్ట్రపతి భావిస్తే రాజ్యాంగం లోని 356వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధించవచ్చు.
- రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన సాధారణంగా ఆరు నెలల కాలం అమలులో ఉంటుంది.
- సంబంధిత రాష్ట్ర గవర్నర్ నివేదిక ఆధారంగా రాష్ట్రపతి రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధిస్తాడు.
- ఆర్థిక అత్యవసర పరిస్థితిని గురించి వివరించే నిబంధన 360వ నిబంధన.
- 360వ నిబంధన ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు జరిగే మార్పులు.
  1.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రత్యేక మార్గదర్శక సూత్రాలను జారీ చేస్తుంది.
  2.ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలను తగ్గించవచ్చు.
  3.రాష్ట్ర ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించాలి.
  4.సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీత భత్యాలను తగ్గించవచ్చు.
- భారతదేశంలో 360వ నిబంధన కింద ఆర్థిక అత్యవసర పరిస్థితిని అసలు విధించలేదు.
- 368వ నిబంధన రాజ్యాంగ సవరణ విధానాన్ని తెలియజేస్తుంది.
- జమ్మూ, కాశ్మీర్ గురించి ప్రత్యేకంగా పేర్కొంటున్న రాజ్యాంగ నిబంధన 370వ నిబంధన.
- రాజ్యాంగంలోని 365వ నిబంధన ప్రకారం గవర్నర్ నివేదికతో పనిలేకుండా రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించవచ్చు.
- 365వ నిబంధన ప్రకారం కేంద్రం జారీచేసే ఆదేశాలను రాష్ట్రాలు పాటించని పరిస్థితులలో రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించవచ్చు.
- లోక్‌సభ ఆమోదించిన ద్రవ్య బిల్లును రాజ్యసభ 14 రోజులలోపు ఆమోదించాలి.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించబడాలంటే ఐదు సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా గానీ, పది సంవత్సరాలు హైకోర్టు న్యాయవాదిగా గానీ పని చేసి ఉండాలి.
- భారత రాజ్యాంగంపై వ్యాఖ్యానం చేసే అధికారం సుప్రీంకోర్టు మాత్రమే ఉంది.
- హైకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి జస్టిస్ అన్నా చాండీ. ఈమె కేరళ రాష్ట్రానికి చెందిన వారు.
- హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.
- భారతదేశంలో మొత్తం 21 హైకోర్టులు ఉన్నాయి.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలు.
- 1870లో లార్డ్ మేయో తీర్మానం స్థానిక సంస్థల స్థాపనకు మూలంగా పేర్కొనవచ్చు.
- 1882లో లార్డ్ రిప్పన్‌చే రూపొందించ బడిన స్థానిక సంస్థల తీర్మానాన్ని భారతదేశ చరిత్రలో స్థానిక సంస్థల అధ్యాయంలో గొప్ప మలుపుగా చెప్ప వచ్చు.స్థానిక సంస్థలకు లార్డ్ రిప్పన్ చేసిన కృషికి గుర్తింపుగా అయనను స్థానికసంస్థల పితామహునిగా పేర్కొంటారు.
- 1957లో బల్వంత్‌రాయ్ మెహతా కమిటీనినియమించారు. ఇది మూడంచెల పంచాయితీరాజ్‌విధానాన్ని సూచించింది.
- 1959 అక్టోబర్ 2వ తేదీన రాజస్థాన్ (నాగోర్ జిల్లా) మొదటిగా పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది.
- 1959 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ (శ్రీకాకుళంజిల్లా)లో పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రవేశ పెట్టారు.

- 1977లో జనతా పార్టీ ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని పంచాయితీరాజ్ సంస్కరణలకోసం నియమించింది. ఈ కమిటీ రెండు అంచెల పంచాయితీ రాజ్ విధానాన్ని సూచించింది.
- పంచాయితీరాజ్ సంస్థలలో అన్ని స్థాయిలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించారు.
- పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించాలని యల్.యం. సింఘ్వీ కమిటీ సూచించింది.
- ఆంధ్రప్రదేశ్‌లో బి.పి.ఆర్. విఠల్ కమిటీ సిఫార్సుల ఆధారంగా మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు.
- మండల పరిషత్‌కు యంపిడివో (మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తాడు.
- పంచాయితీరాజ్ సంస్థలలో బీహార్, మధ్యప్రదేశ్‌లు మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1/3 వ వంతు స్థానాలు మహిళలకు కేటాయించారు.
- 11వ షెడ్యూల్ పంచాయితీరాజ్ సంస్థల గురించి వివరిస్తుంది.
- నూతన పంచాయితీరాజ్ వ్యవస్థ 1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చింది. దీనిలో ముఖ్యాంశాలు – దేశ వ్యాప్తంగా ఏకీకృత మూడంచెల పంచాయితీరాజ్ (గ్రామము, మండలము, జిల్లా స్థాయిలలో) సంస్థల ఏర్పాటు, పంచాయితీరాజ్ వ్యవస్థలో అన్ని స్థాయిలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపడం, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన సీట్ల రిజర్వేషన్ కల్పించడం, స్థానిక సంస్థలకు 5 సంవత్సరాల కాలపరిమితిని నిర్ణయించడం, గ్రామ సభలను తప్పనిసరిగా ఏర్పాటు చేయడం.
- 11వ షెడ్యూల్ ప్రకారం పంచాయితీ సంస్థలకు రాష్ట్రాలు 29 విధులలో స్వయం ప్రతిపత్తి కల్పించాయి.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టమును భారత రాజ్యాంగంలో IXవ భాగంలో 243 ప్రకరణలో పొందుపరిచారు.
- 74వ రాజ్యాంగ సవరణ నగరపాలిక వ్యవస్థకు సంబంధించింది. రాజ్యాంగంలో IX(A) భాగంలో 12వ షెడ్యూల్‌లో 243(పి) నుంచి 243(జడ్‌జి) వరకు గల నిబంధనలు నగర పాలక సంస్థలను గురించి వివరిస్తున్నాయి.
- 1993 జూన్ 1 నుంచి 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం నగర పాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి ఏర్పడింది.
- 10 లక్షల కన్నా ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతాన్ని మెట్రోపాలిటిన్ అంటారు.
- కార్పొరేషన్ ప్రధాన కార్యనిర్వహణాధికారి కమిషనర్.
- మున్సిపల్ కార్పొరేషన్‌లలో మేయర్ నిజమైన కార్యనిర్వహణాధికారి
- భారతదేశంలో 1687లో మొదటిసారిగా మద్రాసును మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేశారు.
- ఆంధ్రప్రదేశ్‌లో మేయర్ కాలపరిమితి 5 సంవత్సరాలు.
- 243–1 నిబంధన ఆధారంగా పురపాలక సంఘాల ఆర్థిక స్థితిని సమీక్షించడానికి విత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.
- **పట్టణ స్థానిక సంస్థలు - రూపాలు**
  పట్టణ స్థానిక సంస్థలలో 8 రూపాలున్నాయి. అవి
  1. మున్సిపల్ కార్పొరేషన్
  2. మున్సిపాలిటీ
  3. నోటిఫైడ్ ఏరియా కమిటీ
  4. టౌన్ ఏరియా కమిటీ
  5. కంటోన్మెంట్ బోర్డు
  6. టౌన్‌షిప్
  7. పోర్టు ట్రస్టు
  8. స్పెషల్ పర్పస్ ఏజెన్సీ
- బ్రిటీష్ వారి కాలంలో మద్రాస్ మున్సిపల్ కార్పొరేషన్‌ను 1688 లో ఏర్పాటుచేశారు.
- స్థానిక ప్రభుత్వాల గూర్చి రాజ్యాంగంలో నాల్గవభాగంలో, 40వ నిబంధనలో ప్రస్తావించారు.
- స్థానిక ప్రభుత్వాలను రాష్ట్ర జాబితాలో చేర్చారు.
- మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫారస్ చేసిన కమిటీ బల్వంతరాయ్ మెహతా కమిటీ.
- మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్, 1959 అక్టోబర్ 2
- జనతా ప్రభుత్వం 1977లో పంచాయితీరాజ్ వ్యవస్థ తీరుతెన్నులను పరిశీలించడానికి నియమించిన కమిటీ అశోక్‌మెహతా కమిటీ
- రెండంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను సిఫారస్ చేసిన కమిటీ అశోక్‌మెహతా కమిటీ.
- ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను 1959 సంవత్సరంలో ప్రవేశపెట్టారు.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1994 ఏప్రిల్ 24న సంవత్సరంలో అమల్లోకి వచ్చింది.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం మూడు అంచెల (పంచాయితీ, మధ్యస్థాయి, జిల్లాస్థాయి) పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రవేశపెట్టబడింది.
- మన రాష్ట్రంలో మండల వ్యవస్థను 1986వ సంవత్సరంలో ప్రవేశపెట్టారు.
- జిల్లా పరిషత్‌కు పాలనాధికారిగా ముఖ్య కార్యనిర్వహణాధికారి వ్యవహరిస్తారు.

| పార్టీ | స్థాపన | వ్యవస్థాపకుడు | ఎన్నికల చిహ్నం | ప్రస్తుత అధ్యక్షుడు |
|---|---|---|---|---|
| కాంగ్రెస్ | 1885 | ఎ.ఓ. హ్యూమ్ | హస్తం | సోనియాగాంధీ |
| బిజెపి | 1951 | శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ | కమలం | నితిన్ గట్కారి |
| సిపిఐ | 1920 | ఎంఎస్ రాయ్ | కంకి, కొడవలి | ఎ.బి.వర్ధన్ |
| సిపిఎం | 1964 | ఇ.యం.ఎస్. డాంగ్ | సుత్తి, కొడవలి,నక్షత్రం | ప్రకాశ్ కారత్ |
| బియస్‌పీ | 1984 | కాన్షీరాం | ఏనుగు | మాయావతి |
| శివసేన | 1969 | బాల్‌థాకరే | విల్లు, బాణం | బాల్‌థాకరే |
| సమాజ్‌వాది | 1992 | ములాయంసింగ్ | సైకిల్ | ములాయంసింగ్ యాదవ్ |
| ఆర్‌జేడీ | 1997 | లాలూప్రసాద్ | లాంతర్ | లాలూప్రసాద్ |
| డిఎంకె | 1949 | అన్నాదొరై | ఉదయించే సూర్యుడు | కరుణానిధి |
| అన్నాడిఎంకె | 1972 | ఎం.జి.ఆర్ | జంట ఆకులు | జయలలిత |
| తెలుగుదేశం | 1983 | ఎన్.టి.రామారావు | సైకిల్ | చంద్రబాబునాయుడు |
| టిఆర్‌ఎస్ | 2001 | కె.చంద్రశేఖర్ రావు | కారు | కె.చంద్రశేఖర్ రావు |
| ప్రజారాజ్యం | 2008 | చిరంజీవి | ఉదయించే సూర్యుడు | చిరంజీవి |

పాలిటీ
APPSC
special
Group - I, II, IV
J.L, D.L

- గ్రామ పంచాయితీ సభ్యులుగా పోటీ చేసే వారికి ఉండాల్సిన కనీస వయస్సు 21 సంవత్సరాలు
- భారత రాజ్యాంగంలోని 243 (ఎ) నిబంధనలో గ్రామ సభ గూర్చి ప్రస్తావించబడింది.
- భారతదేశంలో జిల్లా కలెక్టర్ పదవిని 1772వ సంవత్సరంలో సృష్టించారు.
- అశోక్‌మెహతా కమిటీని జనతా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- గ్రామ పంచాయితీ సభ్యుల సంఖ్య జనాభా ఆధారంగా 5 నుండి 21 మంది వరకు
- జిల్లా స్థాయి కంటే తక్కువ స్థాయిగల పంచాయితీ రాజ్, రెవెన్యూ విధానాన్ని పునర్వ్యవస్థీకరించడానికి తగిన సూచనలు చేసేందుకు ఎ.పి. ప్రభుత్వం నియమించిన కమిటీ బి.పి.ఆర్. విఠల్ కమిటీ
- మనదేశంలో మౌర్యులకాలంలో ఉన్న స్థానిక ప్రభుత్వాలను ప్రస్తావించిన గ్రంథాలు మెగస్తనీస్ ఇండికా, కౌటిల్యుని అర్థశాస్త్రం
- గుప్తుల కాలంలో గ్రామాధికారిని గ్రామాధిపతి పేరుతో పిలిచేవారు.
- చోళులకాలంలో పట్టణ స్వపరిపాలన వ్యవస్థలో అధికారిని నాగరిక పేరుతో పిలిచేవారు.
- కొత్వాల్‌కు సహాయాధికారిగా ఉండే అధికారి మున్సబ్
- 1864లో స్థానిక ప్రభుత్వంపై ఆర్థిక వికేంద్రీకరణ ఉండాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ లార్డ్ లారెన్స్
- 1906 చార్లెస్ హబ్‌హౌస్ ఆధ్వర్యంలో రాయల్ వికేంద్రీకరణ కమిషన్ ఏర్పడింది.
- మద్రాస్ రాష్ట్రంలో జిల్లా మున్సిపాలిటీ చట్టాన్ని 1884వ సంవత్సరంలో ఆమోదించారు.
- రాజస్థాన్ తర్వాత పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రవేశ పెట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- ఆంధ్రప్రదేశ్‌లో గ్రామపంచాయితీ చట్టం 1964కు 1976వ సంవత్సరంలో సవరణ చేశారు.
- 73వ సవరణ ప్రకారం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పంచాయితీ చట్టం 1994 మే 30 నుండి అమలులోకి వచ్చింది.
- ఆంధ్రప్రదేశ్‌లో 1104 మండలాలున్నాయి.
- ప్రతి మండలంలో 35 వేల నుంచి 55 వేల వరకు జనాభా ఉంటుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా ప్రణాళిక బోర్డుకు కలెక్టర్ అధ్యక్షత వహిస్తాడు.
- ఆంధ్రప్రదేశ్‌లో 1971లో పంచాయితీ సమితులను పునర్‌వ్యవస్థీకరించారు.
- అశోక్ మెహతా కమిటీ మండల వ్యవస్థను సిఫారసు చేసింది.
- పంచాయతీ రాజ్ వ్యవస్థ కోసం రూపొందించిన నూతన సాఫ్ట్‌వేర్ స్వరాజ్.

## వివిధ రాష్ట్రాలలో పంచాయితీరాజ్

| అంచల సంఖ్య | వివరాలు | రాష్ట్రం |
|---|---|---|
| 1 అంచ | గ్రామ పంచాయితీ | జమ్ము-కాశ్మీర్, మణిపూర్, త్రిపుర, కేరళ |
| 2 అంచలు | గ్రామ పంచాయితీ, బ్లాక్ | కర్ణాటక, మధ్యప్రదేశ్, అసోం, హర్యానా |
| 3 అంచలు | గ్రామపంచాయితీ, మండల పరిషత్/ బ్లాక్, జిల్లా పరిషత్ | ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ |
| 4 అంచలు | గ్రామ పంచాయితీ, అంచెల పంచాయత్, అంచాలిక పరిషత్, జిల్లా పరిషత్ | పశ్చిమ బెంగాల్ |

## పంచాయితీరాజ్ – ముఖ్య కమిటీలు

| సంవత్సరం | కమిటి | సిఫారసు |
|---|---|---|
| 1957 | బల్వంత్‌రాయ్ మెహతా కమిటి | మూడంచల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పాటు |
| 1977 | అశోక్ మెహతా కమిటి | రెండంచల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పాటు |
| 1984 | హనుమంతరావు కమిటి | జిల్లా ప్రణాళికా సంఘాల ఏర్పాటు |
| 1985 | జి.వి.కె. రావు కమిటి | స్థానిక సంస్థలకు ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలి. |
| 1986 | యల్.యం. సింఘ్వీ కమిటి | స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలి |